ప్రకాశం జిల్లా తేది:12.09.2022

**స్పందన ఫిర్యాదులపై సత్వరమే చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం అందేలా చేయాలి: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపియస్ గారు**

**ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం: జిల్లా ఎస్పీ గారు**

**పోలీస్ స్పందన కార్యక్రమంకు 91 ఫిర్యాదులు**

ప్రజా ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి ఈ రోజు జిల్లా ఎస్పీ గారు జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యలతో వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను జిల్లా ఎస్పీ గారు స్వయంగా స్వీకరించారు. పిర్యాదుదారులతో ఎస్పీ గారు ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.

ఎస్పీ గారు ఆయా ఫిర్యాదులపై సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో వెంటనే ఫోన్ లో మాట్లాడి స్పందన కార్యక్రమంలో వచ్చే ప్రతి అర్జీ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి చట్టప్రకారం విచారణ జరిపి పిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు.

ఉద్యోగాల కోసం ఎదురుచూసే యువత అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని కొంత మంది వ్యక్తులు ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి సులభంగా వారిని మోసం చేస్తున్నారని, అలాంటి వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ గారు సూచించారు. మాయ మాటలు చెప్పి జాబ్ మోసాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు.

ఈ రోజు స్పందన ఫిర్యాదుల్లో కొన్ని...

తనకు మరియు తన భార్యకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తానని ఒంగోలులోని టిడిపి ఆఫీస్ ఎదురుగా ఉన్న శ్రీనాథ్ జాబ్ కన్సల్టెన్సీకి చెందిన దాసరి వెంకటేశ్వర్లు తన వద్ద నుండి విడతల వారిగా 6 లక్షలు రూపాయలు తీసుకోని, ఉద్యోగం ఇప్పించకపోగా డబ్బులు అడుగుతుంటే బెదిరిస్తునట్లు మద్దిపాడుకు చెందిన చల్లపల్లి సుధాకర్ బాబు ఫిర్యాదు.

రైల్వేలో నెలకు రూ. 60 వేలు ఆదాయం వచ్చే ఫుడ్ కాంట్రాక్టును ఇప్పిస్తానని చెప్పి తన వద్ద నుండి ఒంగోలు కు చెందిన అడిగ సుస్మిత మరియు ఆమె స్నేహితుడు పాతగుంట భరణికుమార్ అనే ఇరువురు 5 లక్షల రూపాయలు డబ్బులు తీసుకొని కాంట్రాక్టు ఇప్పించకపోగా ఇచ్చిన డబ్బులు తిరిగి చెల్లించకుండా దుర్భాషలాడుతూ బెదిరిస్తునట్లు కనిగిరికి చెందిన చెక్కా సిహెచ్. VVV. ప్రసాద్ అనే వ్యక్తి ఫిర్యాదు.

ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) కె.నాగేశ్వర రావు గారు, డీటీసి డిఎస్పీ రామకృష్ణ గారు, దిశ డిఎస్పీ పల్లపు రాజు గారు, *DSB DSP* బి.మరియాదాసు గారు, *ICCR* ఇన్స్పెక్టర్ కె.రాఘవేంద్ర గారు, స్పందన ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.






POLICE


POLICE

